అన్ని విధాల అభివృద్ధి చేస్తా..

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్,అక్టోబర్ 7: చిలకానగర్ డివిజన్ పరిధిలోని రూ.52 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా మాట్లాడుతూ బీరప్ప గడ్డ కమ్యునిటీహాల్ వద్ద సీసీ రోడ్డు, కుమ్మరి కుంటలో సీసీ రోడ్డు,చిలుకానగర్ గుట్టపై బ్రహ్మంగారి ఆలయం పక్కన ఓపెన్ జిమ్, నార్త్ కల్యాణపార్కులో ఓపెన్ జిమ్ నిర్మాణాలకు నిధులు వెచ్చిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల వినతులను వెంటనే పరిష్కరించాలి

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7: ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 60 వినతులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో జల ప్రసాదం కేంద్రం ప్రారంభం

జల ప్రసాదం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ

కీసర, అక్టోబర్ 7: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో దీవిస్ లేబరేటరీ యాజమాన్యం సహకారంతో రూ.32 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు జలప్రసాదం కేంద్రాలను సోమవారం కీసరగుట్ట ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీలు నారాయణశర్మ, వెంకటేశ్, ఆలయ సిబ్బంది అధికారులు, దీవిస్ అధికారులు, లైసెన్ ఆఫీసర్ బి. కిశోర్‌కుమార్, సీహెచ్ శ్రీనివాసులు, ఎస్. సాయికృష్ణ పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యేల పూజలు

మల్కాజిగిరి, అక్టోబర్ 7: మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్కులో జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్,మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, మంజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండంపలో అమ్మవారికి మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో చెంగిచర్ల

- డ్రైనేజీ కలుషిత జలాలతో ముంపునకు గురైన పలు కాలనీలు
- దుర్గంధ భరితంగా చింతల చెరువు
- పట్టించుకోని పాలకవర్గం.. మున్సిపల్ అధికారులు



మహాగణపతినగర్ కాలనీ పరిసరాల్లో కాలనీ మధ్యలో నిలిచిన మురికినీరు.

బోడుప్పల్, అక్టోబర్7: బోడుప్పల్ నగరపాలక సంస్థ చెంగిచర్ల సమస్యలకు నిలయంగా మారింది. చెంగిచర్ల పరిధిలోని మహాగణపతినగర్‌కాలనీ, సీపీఆర్ఐ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, లక్ష్మీనర్సింహ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, ప్రతాప్‌ఎన్‌క్లేవ్ తదితర కాలనీలు డ్రైనేజీ కలుషిత జలాలతో నిండి కంపుకోడుతున్నాయి.కలుషిత జలాల నుంచి వెలువడే విషవాయులతో పిల్లలు, పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. పక్కనే ఉన్న చింతల చెరువు సమస్యను మరింత జఠిలం చేస్తుంది....సమస్యను పరిష్కరించాలని పలు మార్లు ఫిర్యాదు చేసినా పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకునే నాథుడే లేడు

కొన్ని నెలలుగా అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేడు. ఎగువ ఉన్న దాదాపు పది కాలనీల డ్రైనేజీ నీరు మా కాలనీలోకి చేరి చెరువును తలపిస్తుంది. అనారోగ్యాలకు గురవుతున్నాం.సమస్యను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతాం.

-ఎల్లంకి చిరంజీవి, మహాగణపతి నగర్ కాలనీ, చెంగిచర్ల

పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోల్

సమస్యను త్వరలో పరిష్కరిస్తాం..

ఎగువ కాలనీల డ్రైనేజీ నీరు తక్కువ డయా సైజులో ఉన్న డ్రైనేజీలో చేరడంతో ఈ సమస్య ఏర్పడుతుంది. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో నిధులు కేటాయింపు జరిగింది. త్వరలో టెండర్లు పిలుస్తాం. చెంగిచర్ల పరిధిలోని ఎంఎల్ఆర్‌కాలనీ డ్రైనేజీ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.చింతల చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకుంటాం.

– జి.రామలింగం, కమిషనర్, బోడుప్పల్‌మున్సిపల్ కార్పొరేషన్.

ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి

ఉప్పల్, అక్టోబర్ 7 : కక్షిదారులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ కృషి చేస్తుందని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బాలభాస్కర్‌రావు పేర్కొన్నారు. ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ టోల్ ఫ్రీ నెంబర్ 15100కేటాయించిందని, వారి ఆదేశాల మేరకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉచితంగా న్యాయ సహాయం కావాల్సిన వారు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఉచితంగా న్యాయ సహాయం పొందాలని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఇంట్లో అగ్నిప్రమాదం

నేరేడ్‌మెట్, అక్టోబర్ 7: అగ్నిప్రమాదం జరిగిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..సాయినాథ్‌పురం వెంకటేశ్వర కాలనీలో మహారుషి నివాసం ఉంటున్నాడు. సాయంత్రం ఇంట్లో బట్టలు ఐరెన్ చేసుకోవడానికని ఐరన్‌బాక్స్‌ను ఆన్‌చేసి మరచిపోయాడు. దీంతో అక్కడే బెడ్, బుక్స్ అంటుకొని ప్రమాదం జరిగింది. స్థానికులు ఇంటి యజమాని డయల్ 100కు ఫోన్ చేశారు. దీంతో వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కేసు నమోదు చేసి ఎలాంటి నష్టం వాటిల్లలేదని పోలీసులు తెలిపారు.

రోడ్డు పనులు చేపట్టండి

కాప్రా, అక్టోబర్ 7: డివిజన్‌లోని గాంధీ నగర్ బస్తీలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బస్తీవాసులు సోమవారం ఫిర్యాదు చేశారు. సర్కిల్ డిప్యూటీకమిషనర్ జగన్ ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగాలకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదు చొప్పున అందాయని, వాటి పరిష్కారం కోసం ఆయా విభాగాల అధికారులకు పంపించామని తెలిపాయి. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఖండిద్దాం

కాప్రా, అక్టోబర్ 7: పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధఉన్మాదాన్ని ఖండించాలని, ప్రపంచ శాంతికోసం భారతదేశ ప్రజలు కృషిచేయాలని సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ కూడలి వద్ద పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ సోమవారం ప్లకార్డులతో నిరసన ఆందోళన చేపట్టారు.ఈకార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్‌రావు, సీపీఎం మేడ్చల్ జిల్లా సీనియర్ నేత చంద్ర శేఖర్, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మిరాయల సాయిలు, రాజు,, సీపీఎం జిల్లా సీనియర్‌నేతలు శ్రీనివాస్, ప్రసాద్,పాల్గొన్నారు.

గొర్ల కాపరుల సభ్యత్వ నమోదు ప్రారంభం

కీసర,అక్టోబర్7: మండలంలోని గోధుమకుంటలోని గొర్ల కాపరుల వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఓబీసీ మోర్చా జిల్లా ఆధ్వర్యంలో గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ చీర సురేశ్‌కుర్మ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ గొర్ల కాపరుల కోసం తాను అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా గొర్ల కాపరుల సెల్ రాష్ట్ర కో కన్వీనర్ రాజా రమేశ్, మహేశ్, జిల్లా ఇన్‌చార్జి ఆంజనేయులు, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్‌యాదవ్, సంతోష్ రెడ్డి, పవన్‌గౌడ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, బాలేష్, ముత్యంరెడ్డి,శ్రీశైలం పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

శామీర్‌పేట, అక్టోబర్ 7: అలియాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ ఆలయ నిర్మాణ పనులకు దాత గట్టు హరిశంకర్ రూ.25 వేల విలువ వేసే సిమెంట్‌ను సోమవారం విరాళంగా అందజేసి తన భక్తిని చాటుకున్నాడు. దీంతో పద్మశాలి సంఘం అలియాబాద్ గ్రామ అధ్యక్షుడు పడిగె రవీందర్ దాతను అభినందించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Smt. Dr. Banoth Sushama & Ms. Divya Banoth, R/o. Hyderabad, this Public notice is being issued in general are hereby informed that my client are indented to purchase ie., All that the Plot bearing Nos. 77, Eastern Part, admeasuring area 96 Sq. Yards., and Plot No. 78 Western Part, admeasuring 54 Sq. Yards., total admeasuring 150 Sq. Yards (out of 516 Sq. Yards), in Sy. No. 43, situated at "SRI SAI SUMA ENCLAVE", Yellareddyguda, Kapra, Under GHMC, Kapra Circle and Mandal, Medchal - Malkajgiri District., from Sri. V. Mallareddy, & Sri. Yenimireddy Malyadri Reddy, and entered into agreement of sale by paying earnest amount. Any person/ institution/ authority having any interest over the above said property, may contact with the undersigned within 15 days from the date of this publication. Hence, this Public Notice for purchase of the property.

Sd/- **S. ARUN SATHYA PRASAD**
Advocate
#Room No. 6, 5th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Centre, Secunderabad-03.
Ph: 8008059359, 9494152153

రవాణా సౌకర్యం కోసం వినతి

అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీ వాసులు

మేడ్చల్, సెప్టెంబరు 7 : వేలాది మంది ప్రజలు రాకపోకలకు అనువుగా ఉన్న రోడ్లను తెరిపించి, రోడ్డు సౌకర్యం మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ రాఘవేంద్రనగర్ కాలనీవాసులు సోమవారం అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని మూడో వార్డులో శ్రీరాఘవేంద్రనగర్ కాలనీతో పాటు టీచర్స్ కాలనీ, గణేశ్ గ్రీన్ పార్కు, విజేత విల్లాస్, వర్జన్ సిటీ విల్లాస్, బ్రాడ్‌వే, ఎస్ఎల్ఆర్ వెంచర్, అపర్ణ వెంచర్, ఇందిరమ్మ కాలనీ, ఎంఎన్‌డీ వెంచర్, అనన్య కాలనీ, బాలాజీనగర్, కేఎల్ఆర్, జయదర్శిని కాలనీ, హైటెక్, క్రీక్, సీఎంఆర్, విజ్ఞాన్ పాఠశాలలు, శాంతా బయోటెక్ కంపెనీ ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోడ్లు ఉన్నాయని, ఆ రోడ్లను లోటస్ వెంచర్‌లో మూసి వేశారన్నారు. రోజు రోజుకు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్త కొత్త కాలనీల ఏర్పాటవుతున్నాయని, నివాస గృహాలు పెరుగుతున్నాయని తెలిపారు. దీంతో ఉన్న కోర్టు రోడ్డు ఒక్కటి సరిపోవడం లేదని తెలిపారు. లోటస్‌లో లే ఔట్ ప్రకారం ఉన్న రోడ్లను తెరిపిస్తే వేలాది మంది అనుకూలంగా ఉంటుందని, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో కాలనీ అధ్యక్షుడు భద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు సాయి, మురళీ, రాంప్రసాద్, సత్యపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాలచందర్, కేశవ రెడ్డి, ఎల్లం, సాయి, రవీందర్, యాదగిరి పాల్గొన్నారు.

ఉత్తమ సామాజికవేత్తగా సునీల్ వర్మకు అవార్డు

చర్లపల్లి,అక్టోబర్ 7 : తెలుగు రాష్ట్రాల క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఉత్తమ సామాజికవేత్తగా ఈసీఐఎల్ టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన సునీల్‌వర్మకు అవార్డుతో పాటు లక్ష రూపాయల రివార్డును ప్రతినిధులు అందజేశారు. తెలుగు రాష్ట్రాల క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు శ్రీహరి రాజు, మైనర్ రాజు, నాగరాజు, డాక్టర్ రఘు, డీవీ ఎస్ఎస్.రాజు, డాక్టర్ పీవీ.రామచంద్రరాజులు సునీల్ వర్మకు అవార్డును అందజేశారు.

అవార్డు అందుకుంటున్న సునీల్‌వర్మ తదితరులు

సంక్షేమం..అభివృద్ధియే లక్ష్యం

మాదాపూర్:సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మ న్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్‌లో సోమవారం డివిజన్‌లోని పలు కాలనీల్లో రూ. 5 కోట్ల 1 లక్షా 30 వేల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు శేరిలింగంపల్లి కాం గ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్, జీ హెచ్ఎంసీ అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

రోడ్డు విస్తరణ మార్కింగ్‌లో సమన్యాయం పాటించాలి

నాగారం మున్సిపాలిటీలో వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్లాట్ల యాజమానులు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7: నాగారం నుంచి రాంపల్లి వరకు చేపట్టే రోడ్డు విస్తరణ మార్కింగ్‌లో సమన్యాయం పాటించి తమకు న్యాయం చేయాలని ఇంటి యజమానులు నాగారం మున్సిపాలిటీలో వినతిపత్రాన్ని అందజేశారు. నాగారం నుంచి రాంపల్లి గ్రామ పరిధి వరకు ఉన్న ప్రధార రోడ్డు విస్తరణకు ఇటీవల మార్కింగ్ చేశారని, ఆ మార్కింగ్‌లో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. దక్షిణం వైపు ప్లాట్లలలో అధిక భాగం మార్కింగ్ చేశారని, ఉత్తరం వైపు ఉన్న ప్లాట్లకు ఏ మాత్రం మార్పులు లేవని ప్లాట్ల యజమానులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి మార్కింగ్‌ను న్యాయబద్ధంగా రోడ్డు మధ్య నుంచి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అదామ్ షాఫి, 50మందిఇండ్ల యజమానులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడువారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందాలంటే ఒక్కో పేపర్‌కు గోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తుచేసుకోవాలనిసూచించారు.

లా కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్ష తేదీలు ఖరారు అయినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రభాత రాజ్ కొనోవార్ (ఫైల్)

పీర్జాదిగూడ, అక్టోబర్ 7: వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం....బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచర్ల తులుప్‌హోటల్ సమీపంలో నివాసం ఉంటున్న ప్రభాత రాజ్ కొనోవార్ (55) ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 2న సాయంత్రం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆయన ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తీరొక్క రూపం..భక్తుల తన్మయత్వం

బోడుప్పల్ ద్వారకానగర్‌లో ఆలయంలో మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన కొమురమ్మ



హబ్సిగూడ ఎన్‌జీఆర్ఐ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ఎస్‌బీహెచ్ (బ్యాంక్) కాలనీలో లలితాదేవి అలంకారంలో దుర్గమ్మ

ఉప్పల్ వాసవీ ఆలయంలో మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు

మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ తల్లి అన్నపూర్ణ దేవీగా దర్శనం

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో మహంకాళిగా గాయత్రీ మాత దర్శనం

శామీర్‌పేట:తూంకుంటలోని శ్రీగాయత్రీ మహాక్షేత్రంలో వనదుర్గా దేవిగా దర్శనం

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో శ్రీ లలితాత్రిపురసుందరీదేవిగా అమ్మవారి దర్శనం

బోడుప్పల్:లలితాగౌరీత్రిపురసుందరీదేవిగా మాతానిమిషాంభికాదేవి దర్శనం

కీసరగుట్టలో లలితాత్రిపురసుందరీదేవిగా అమ్మవారి దర్శనం